విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 18, నవంబరు 2025

కుక్కల దాడితో 16 గొర్రెలు మృతి..

గొర్రెల కాపరిని ఆదుకోవాలి ..

విశాలాంధ్ర-అనంతపురం: కుక్కల దాడితో 16 గొర్రెల మృతి చెందడంతో దాని మీదే ఆధారపడుతున్న గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్ల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్లపోతలయ్య సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి.లింగమయ్య కోరారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జమ్మలదిన్నె గ్రామానికి చెందిన పుట్లయ్య యాదవ్ తన జీవన ఉపాధి కోసం గొర్రెలను సాగుతూ జీవనం సాగించేవారు అన్నారు. రెండు రోజుల క్రితం గ్రామంలో వీధి కుక్కలు గొర్రెలపై దాడి చేయడంతో 16 గొర్రెలు మృతి చెందాయన్నారు. ఒక్కసారిగా 16 గొర్రెలు మృతి చెందడంతో పుట్ల యాదవ్ కుటుంబం రోడ్డున పడిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విచారించి గొర్ల కాపరికిని తగిన ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సమావేశంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి.నాగప్ప, కార్యదర్శి సివిహరికృష్ణ, పాల్గొన్నారు.

వైద్య పరికరాల యూనిట్ ప్రారంభం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల ఆధ్వర్యంలో సోమవారం వైద్య పరికరాల యూనిట్ ప్రారంభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న ఎక్సరే, ఐసీయూ మానిటల్ యూనిట్ని ప్రారంభించారు. అలాగే ఆస్పత్రిలోని వైద్యులు సిబ్బందితో ఆస్పత్రి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రి భవనం నిర్మించారు. కానీ ఆ భవనంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రికి మౌలిక వసతులు కల్పించడానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డేవిడ్, ఇస్దాని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్తిని క్వింటా రూ.12 వేలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకట రాముడుయాదవ్

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: రైతులు పండించిన పత్తిని క్వింటా రూ.12వేలతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దవడుగూరు తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహాసీల్దార్ ఉషారాణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వి.వెంకటరాముడుయాదవ్, సీపీఐ సీనీయర్ నాయకులు వై.సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పెద్దవడుగూరు మండలంతో పాటు తాడిపత్రి నీయోజకవర్గంలోని అన్ని మండలాలలో పత్తి, వేరుశనగ, మొక్కజోన్న తదితర పంటలు సాగుచేసి ఖరీఫ్‌లో సరైన వర్షాలురాక పెట్టినపెట్టుబడి కూడా రాక రైతులు నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. కరువు మండలాల జాబితాలో తాడిపత్రి నియోజకవర్గాన్ని పాలకపక్షాలు విస్మరించాయని పేర్కొన్నారు.గత రెండు మూడు సంవత్సా రాలుగా పత్తి నిల్వలు గిట్టుబాటులేక పేరుకు పోయా యన్నారు. పత్తిక్వింటా 5వేలు నుండి 6వేలు ధర ఏ విధంగా రైతుకు గిట్టుబాటు అవుతాదో పాలకులు చెప్పాలన్నారు. క్వింటా రూ.12వేలతో, మొక్కజొన్న క్వింటారూ.2500తో ప్రభుత్వమే రైతు సేవాకేంద్రాలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ప్రతి సంవత్సరము అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల ఎక్కువతున్నాయన్నారు. ఏటా సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నదని, అరటి ధర2వేలకుపడిపోయి రైతుల బాధలు అంతా ఇంతా కాదన్నారు. గిట్టుబాటు ధరఇచ్చి ఆదుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ప్రతి రైతుకు రూ.20 వేలు అన్నదాతసుఖీభవ వెంటనే అందించాలని, పంటలు నష్టపోయిన రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని, ప్రతి చేనేత కార్మీకునికి సంవత్సారానికి 24 వేలు అందించాలని కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ, రంగస్వామి, సీపీఐ సీనీయర్ వడుగూరు నారాయణ, నాయకులు, ఉశేన్ పీరా, రంగనాయకులు, అల్లాబకాష్, సుధాకరగౌడు, చిన్న నారాయణస్వామి, పప్పు నారాయణస్వామి, రఘురామయ్య, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

కూడేరులో ప్రభుత్వ జూ.కళాశాల ఏర్పాటు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు మాట్లాడుతూ కూడేరు మండలం నుండి మరుట్ల, కమ్మూరు, జల్లిపల్లి, కొర్రకోడు, కరుట్లపల్లి గ్రామాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి రోజూ అనంతపురం జిల్లా కేంద్రానికి ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించుటకు ఉదయాన్నే టిఫిన్ కూడా చేయకుండా పల్లెల్లో బయలుదేరి కూడేరుకు చేరుకోవాల్సి వస్తుందన్నారు. అక్కడి నుండి అనంతపురం రావడానికి బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తుందని అదేవిధంగా బస్సులు నిత్యం రద్దీగా ఉంటున్నా కూడా విద్యార్థులు బస్సులో నిలబడి,ఇరుక్కొని రావాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు ఆటో బస్సు చార్జీల ఆర్థిక భారం భరించలేక పల్లెటూర్ల నుండి విద్యార్థులు చదువు మధ్యలోనే మానేస్తున్నారని.. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే కూడేరులో ప్రభుత్వ జూ.కళాశాలను ఏర్పాటు చేసేందుకై చొరవ చూపాలని, పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు సాయి పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ స్కూళ్లు, కాలేజీ బస్సులపై చర్యలు తీసుకోవాలి..

నేడు ఆర్డీఓ కార్యాలయాల ఎదుట ధర్నా

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్

విశాలాంధ్ర-రాయదుర్గం: అర్హత లేని ప్రైవేట్ స్కూల్ కాలేజీ బస్సులు ఫిట్నెస్ లేకుండా విద్యార్థులు ప్రాణాలతో ప్రమాదం కలిగిస్తున్న రవాణా విధానాలపై తక్షణమే నియంత్రణ చర్యలు తీసుకోవాలని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఆర్టీవో కార్యాలయల ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు ఏఐవైఎఫ్. నాయకులు సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయంలోని పత్రిక సమావేశంలో తెలిపారు. ఏఐవైఎఫ్. అనంతపురం జిల్లా అధ్యక్షులు కొట్రేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రైవేట్ ట్రావెల్స్, అలాగే అనేక ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ కాలేజీలు వాహన ఫిట్‌నెస్ నిబంధనలు పాటించకుండా, అధిక సంఖ్యలో విద్యార్థులను రవాణా చేస్తున్నాయన్నారు. బస్సుల్లో చాలా వరకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు లేకుండా నడుపుతున్నారని, మరమ్మతులు చేయని ప్రమాదకర వాహనాలు, అవసరమైన సేఫ్టీ స్టాండర్డ్స్ లేని బస్సులు ఇలాంటి నిర్లక్ష్యం కారణంగా ఇటీవల రాష్ట్రంలో జరిగిన పలు ప్రమాదాలు విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బస్సులను వెంటనే తనిఖీ చేసి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలు తప్పనిసరిగా అమలు పరచాలన్నారు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, రూట్ పర్మిట్, డ్రైవర్ లైసెన్స్‌లపై ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించి విద్యార్థుల రక్షణ కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక రోడ్డు భద్రత కమిటీని తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్. తాలూకా కోశాధికారి నాగయ్య శంకర్ గంగాధర సురేష్ తేజ పాల్గొన్నారు.

శిథిల హాస్టళ్లను తొలగించి నూతన భవనాలు నిర్మించాలి

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహాలకు మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం జిల్లా డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డికి ఏఐఎస్ఎఫ్ టఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ అనంతపురం నగర నడిబొడ్డులో ఉన్న ఎస్సీ బాలురు వసతిగృహం గత ఎనిమిది సంవత్సరాల నుండి వయనిరుపయోగంగా శిథిలా వ్యవస్థకు చేరుకుందని ఉన్నతాధికారులు కనీసం ఈ వసతి గృహాన్ని సందర్శించక పోవడం సిగ్గుచేటన్నారు. సదురు హాస్టల్ కి నిర్మాణానికి నిధులు కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. నిర్మించడం వల్ల నగరానికి సుదూర ప్రాంతంలలో బాడుగ భవనాలలో నున్న హాస్టల్ విద్యార్థులకు ఉపశమనం కలుగుతుందన్నారు. అద్దె భవనంలో చదువుకోవడానికి వసతులు సక్రమంగా లేవని జిల్లా డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపి తగు న్యాయం తప్పక చేస్తానని డిప్యూటీ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి త్రిలోక్, నగర సహాయ కార్యదర్శి సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

సిపిఐ నాయకురాలు మృతి..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో మండల మహిళా కార్యదర్శిగా పార్టీలో సేవలందించిన మాబ్బీ(52) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. మండల సిపిఐ నాయకులు మాబ్బీ భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

రాష్ట్రస్థాయి జిల్లా సాఫ్ట్ బాల్ పోటీలకు మరుట్ల 2 కాలనీ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-కూడేరు : మండల పరిధిలోని మరుట్ల రెండవ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం శరవన్ కుమార్ సాఫ్ట్‌బాల్ జిల్లా టీంకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ తెలియజేశారు. నవంబర్ 22వ తేదీ నుంచి తూర్పుగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అనంతరం జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యుడు ప్రభాకర్ ను, క్రీడా కారుడిని అభినందించారు..

కిలిమంజారోను అధిరోహించిన దుగుమర్రి అమ్మాయి

విశాలాంధ్ర - నార్పల : 5895 మీటర్లు ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని , నార్పల మండల పరిధిలోని దుగుమర్రి గ్రామానికి చెందిన కె.కుసుమ అధిరోహించడం పట్ల చాలా గర్వంగా ఉందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కె. కుసుమ 19 ఏళ్ల కే కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించడం పట్ల కుసుమకు నా అభినందనలు తెలియజేస్తున్నా అని తెలిపారు. నవంబర్ 12 ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఫ్రీస్టాండింగ్ పర్వతం, ఆఫ్రికా ఖండంలోనే అత్యంత ఎత్తైన కిలిమంజారో శిఖరం మీద మన భారతదేశ మువ్వన్నెల జెండాను ఎగురవేశి, గౌ. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సి.ఎం.పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ పాటు నా ఫోటోను కూడా ఎగరవేయడం చాలా గర్వంగా ఉందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. మన దేశ, రాష్ట్ర కీర్తిని కిలిమంజారో పర్వతం మీద చాటి చెప్పినందుకు చాలా సంతోషం. దుగుమర్రి యువతి కుసుమను చదివిస్తూ, పర్వతారోహణకు ప్రోత్సాహం అందించిన పెద్దలు,తల్లిదండ్రులకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కొరకు చాలా కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రపంచంలో ఎత్తయిన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన కుసమకు అన్ని విధాలా అండగా ఉంటాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా,ఐ.టి. శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి, సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు.

అక్రమ మైనింగ్‌పై వెంటనే చర్యలు తీసుకోండి

మాజీ ఎంపీ తలారి రంగయ్య

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో యాటకల్లు, ఐదుకల్లు గ్రామాల మధ్యలో ఉన్న దేవరకొండ 185 సర్వే నంబర్లు, 292 ఎకరాల విస్తరణలో కొండకు ఎలాంటి పర్మిషన్ లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్నారని ఈ అక్రమ మైనింగ్ క్వారీ దందా గత కొన్ని నెలలు నుంచి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఎమ్మెల్యే దోచుకుంటున్నారని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో సంబంధిత గ్రామస్తులతో కలిసి కలెక్టర్ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ దేవరకొండ కొండ బ్లాస్టింగ్ ఆపాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని, ఇదే విషయం రెండు రోజుల క్రితం కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లగా దేవరకొండ కొండ బ్లాస్టింగ్‌ను ఆపేసినట్టు స్థానిక అధికారులతో తప్పుడు సమాచారం జిల్లా అధికార యంత్రాంగానికి పంపారన్నారు. దాదాపు 292 ఎకరాల విస్తీర్ణత ఉండే కొండలో పురాతన దేవాలయాలు, జంతువులు, పెద్ద పెద్ద వృక్షాలు, కొండపై ఆధారపడే ఎన్నో జీవరాసులు ఉన్నాయని, అధికార పార్టీ నాయకులు అక్రమ మైనింగ్‌తో వాటినన్నింటినీ లేకుండా చేస్తున్నారని మండి పడ్డారు. ఎలాంటి పర్మిషన్లు లేకున్నా పెద్ద పెద్ద మిషనరీలు తెప్పించి కొండలను, ప్రకృతిని నాశనం చేస్తున్నారని అన్నారు కొండలలో బ్లాస్టింగ్ చేసి కంకరను తరలిస్తే సంబంధిత గ్రామ ప్రజలు స్పందించి అడిగితే వారిపై అసభ్యకరంగా బీహార్ యువకులతో హిందీలో తిట్టించడం, ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్ర బాబుపై తలారి రంగయ్య మండిపడ్డారు. అక్రమ మైనింగ్ బ్లాస్టింగ్‌ను ఆపకపోతే బాధిత గ్రామ ప్రజలను కలుపుకుని ప్రజా ఉద్యమాలు చేపడతామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజవర్గం అధ్యక్షురాలు నాగమ్మ మండలం పార్టీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు, జెడ్పిటిసి మంజునాథ్, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, పాల్గొన్నారు.

19 నుండి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 19వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సోమవారం ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. విద్యార్థులు ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయించనున్నట్లు వెల్లడించారు. 5 నుంచి 15 ఏళ్లలోపు పిల్లలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాల్సి ఉంటుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ సేవలను ఉచితంగా పొందవచ్చని వివరించారు. 19వ తేదీన ఉంతకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూరిబా బాలికల పాఠశాల, 20,21 తేదీల్లో ఉద్యహాల్, నేమకల్, ఉన్నత పాఠశాల, 22,24 తేదీల్లో శ్రీధర్ ఘట్ట , చంద్రగిరి ఉన్నత పాఠశాల, 25న గోనెహాళ్, దేవగిరి ఉన్నత పాఠశాల, 26న లింగదహాళ్, సింగనహళ్లి ఉన్నత పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని నాగలాపురం గ్రామం లో శ్రీ దుర్గమ్మ దేవాలయం నిర్మాణం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మోహన్ రెడ్డి చేతులమీదుగా రూ.40 వేలే నాగలాపురం ఎస్సీ దేవాలయ కమిటీ సభ్యులు దుర్గప్ప, ఉలగప్ప, జంబన్న, నాగార్జున వారికి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాగలాపురం యువ నాయకుడు గోవిందు, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కెసి. హనుమంతు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-యాడికి : స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో టీసీఎస్ కంపెనీ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో సోమ వారం విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. టిసిఎస్ కంపెనీ ప్రతినిధులు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సీనియర్స్ విభాగంలో రూప దీపిక, లలిత, కీర్తనలు, జూనియర్స్ విభాగంలో ప్రణతి, నసీర్ బాబా, మోక్షితలు మొదటి, రెండవ, మూడవ బహుమతులు గెలుపొందారు. ముఖ్యఅతిథి డాక్టర్ అయేషా, టిసిఎస్ కంపెనీ ప్రతినిధులు సురేష్, హరిలకు పాఠశాల మేనేజ్‌మెంట్ నాగేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా 72వ సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా ఏపీరాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులుగుర్రం లక్ష్మీనారాయణ, సహకార విద్యాధికారి ఎంబి మురళీమోహన్ సంఘపు మానిటరింగ్ ఆఫీసర్ ఎస్.మహబూబ్ దౌలా సీనియర్ ఇన్స్పెక్టర్ సహకార వారోత్సవా లను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ కొత్తగా నిర్మించుకున్న గోడౌన్లను శింగనమల, తరిమెల, శోధనపల్లెలో వాటిని వినియోగించుకోవాలని కోరారు. సంఘం మానిటరింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ శింగనమల లో నిరుపయోగంగా ఉన్న భవనం రిపేరు చేయించి దానిని ఫంక్షన్ హాల్గా ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ సంఘం కార్యకలాపాలు పూర్తిగా కంప్యూటర్ సేవలను సభ్యులందరూ వినియోగించుకొని బకాయిలు త్వరగా చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలన్నారు.

పర్యావరణం-పచ్చదనంపై శిక్షణ

విశాలాంధ్ర-ఎల్లనూరు : గ్రామాలలో పర్యావరణ పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించడంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా అధికారులు పంచాయతీరాజ్ అధికారులకు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, గ్రీన్ అంబాసిడర్లకు, 18,19, 21 తేదీల్లో మండల కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి కరుణసాగర్ తెలిపారు.

తోపుదుర్తి ముడుపుల డిమాండ్‌తోనే జాకీ తరలిపోయింది

-ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: నాటి టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు సహకారంతో రాప్తాడుకు జాకీ పరిశ్రమను తీసుకొస్తే తోపుదుర్తి ముడుపుల డిమాండ్లతో ఆ జాకీ తరలిపోయిందని ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శించారు. జాకీ పరిశ్రమ స్థలంలో రేమండ్ పరిశ్రమను నెలకొల్పడం కోసం రూ.497 కోట్లు పెట్టుబడితో మంజూరైన సందర్భంగా సోమవారం ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ చిత్రపటాలకు టిడిపి యువనేత పరిటాల శ్రీరామ్, టీడీపీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఒత్తిళ్లతో తరలిపోయిన జాకీ పరిశ్రమ స్థానంలో 4వేల మందికి తిరిగి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదే కంపెనీ లేక ఇతర కంపెనీలను తీసుకొస్తామని ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేశామన్నారు. పరిశ్రమలు వస్తే ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. రాప్తాడు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన సీఎంకు, ఎన్.డి.ఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు అంజనప్ప, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహశీల్దార్ విజయకుమారి, టిడిపి కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీన, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం మరూరు సింగల్ విండో అధ్యక్షుడు గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ కృష్ణ, సర్పంచులు సాకేతిరుపాలు ఉజ్జినప్ప, మిడతల శీనయ్య, నరేష్, ఎంపీటీసీ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా పడి..వ్యక్తి మృతి

10 మందికి గాయాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం చిన్న హెూతురు గ్రామం వద్ద సోమవారం ఆటో బోల్తా పడిన ప్రమాదంలో తిరుపతయ్య అనే వ్యక్తి మృతి చెందగా మరో 10 మందికి గాయాలయ్యాయి. ఉరవకొండ నుంచి ప్రయాణికులతో ఆటో చిన్నహెూతురుకి వెళ్తుండగా గ్రామ సమీపంలో ఒక్కసారిగా ఆటో బోల్తాపడడంతో ఈ సంఘటన జరిగింది. గాయపడిన తిరుపతయును గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. గాయపడిన వారిని కూడా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రామగిరికి చెందిన తిరుపతయ్య గడే హెూతురులో బంధువైన వన్నప్ప అనే వ్యక్తి మృతి చెందగా చూడడానికి వెళుతుండగా ఈ సంఘటన జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడు రాజశేఖర్ రావుకు సన్మానం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో గౌతమి గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడుగా ఎంపికైన ఎంపికైన రాజశేఖర్‌రావుకు సోమవారం వైసీపీ ఐటీ విభాగం జిల్లా అధ్య క్షుడు వై.రాజశేఖర్ రెడ్డి శాలువా తో సన్మానం చేశారు. బ్రాహ్మణ సంఘం అబివృద్ధి కోసం కృషిచేయాలన్నారు ఇలాంటి ఎన్నో పదవులు రావాలని అభినందించారు. పూజారుల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు సేవలందిస్తానని రాజశేఖర్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి సాయి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ లీకై ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక పట్టణం లో రాయల్ సర్కిల్ వద్ద ధాత్తూరు రామాంజనేయులు ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై ఇద్దరు గాయాలపాలయ్యారు. వివరాల్లో కి వెళితే సోమవారం రామాంజనేయులు ఇంట్లో కుటుంబ సభ్యులు వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ లీకే మంటలు రావడంతో మహిళలకు ముఖానికి, చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్సలు అందించారు. ప్రాణాపాయం లేదవని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి..

విశాలాంధ్ర-యాడికి: జిల్లా కేంద్రంలో సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్‌లో యాడికి మండల సిపిఐ సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న సోమవారం సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులకు వినతి పత్రం రూపంలో విన్నవించారు. యాడికి గ్రామపంచాయతీలో దాదాపు రూ.50 లక్షలు పంచాయతీ నిధులు దుర్వినియోగంపై యాడికి ఎంపీడీవోకు 27-7-25 వ తేదీన అర్జీ ఇచ్చినట్లు తెలిపారు. విచారణ జరిపించి వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ ఈ రోజు వరకు ఏమీ చర్యలు తీసుకున్నారు అన్నది అంతు పట్టడం లేదని అన్నారు. 11-08-25 తేదీన పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రం అందజేశారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదు పై చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య జీతాలు కార్మికులకు ప్రతినెలా తప్పనిసరిగా ఇవ్వాలని, గొర్ల మార్కెట్‌కు దాదాపు 40 గ్రామాల ప్రజలు వ్యాపార నిమిత్తము వస్తుంటారు. కానీ కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం గొర్ల మార్కెటు వేలం వేయకుండా అక్రమంగా మార్కెట్‌ను పెట్టి జేబులు డబ్బులు నింపుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని ప్రవేట్ పరం చేయడం ఎంతవరకు సబబు అని ఈ విషయంపై 11-8-25వ తేదీన అర్జీ ఇచ్చామన్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఆదాయానికి గండిపడకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ సిపిఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు రోగులను గుర్తించి చికిత్స అందించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లాలో కుష్ఠు వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని జిల్లా లెప్రసి ఎయిడ్స్ టిబి అధికారి డా.బి.జయలక్ష్మి ఆశాలు, ఏఎన్ఎంలకు సూచించారు. నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్, ఇందిరాగాంధీనగర్ పరిధిలో సోమవారం నుంచి ఇంటింట సర్వే నిర్వహించి ఏ ఇంట్లో అయితే కుష్ఠు కేసు నిర్ధారణ అయిందో ఆ ఇంటి కుటుంబ సభ్యులకు సింగిల్ డోస్ రిఫామైసిన్ ఇవ్వాలని తెలియజేశారు. కుష్ఠు లక్షణాలను ప్రాథమిక ప్రాథమిక దశలోనే గుర్తించి ఎండిటి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ నాయుడు, పారా మెడికల్ అధికారి నాగన్న, డిపిఎంఓ పాల్గొన్నారు.

ప్రతిభ, నైపుణ్యంతోనే ఉద్యోగ అవకాశాలు పొందొచ్చు..

విశాలాంధ్ర-గుంతకల్లు: ప్రతిభ, నైపుణ్యాలతోనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని శ్రీ శంకరానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఐ.సీ.టీ అకాడమీ మరియు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 15 రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. ముఖ్య అతిథులు కళాశాల ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర్లు, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ శిక్షకులు డాక్టర్ బోధిసత్వ కొందరు ఐసిటి అకాడమీ నోడల్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐ.సీ.టి అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ సెక్టార్, ఇన్సూరెన్స్‌లకు సంబంధించి ఈ శిక్షణ ఉంటుందన్నారు, కళాశాల ఐ.సీ.టీ అకాడమీ నోడల్ ఆఫీసర్ కురుపాటి రాకేష్, మెంటర్స్ డాక్టర్ శ్రావణి, మైమూన్ అధ్యాపకులు బసెట్టిక్రిష్టయ్య, పాల్గొన్నారు.

పీపీపీ విధానం తగదు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానంతో పేదలకు వైద్య వైద్య సేవలు భారం అవుతాయని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. పీపీపీ విధానానికి వ్యతిరేకంగా నగరంలోని 18వ డివిజన్ పరిధిలో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం కార్పొరేటర్ ముంతాజ్,జిల్లా గ్రీవిన్స్ సెల్ అధ్యక్షులు భాకే హాబీబుల్లా ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజాలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలోకి తీసుకువచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. కార్పొరేటర్ కమల్ భూషణ్, వైసీపీ నాయకులు దాదు,ఖాజా,నూర్ మహమ్మద్, కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

వృక్ష సంపదతో అనంత సస్యశ్యామలం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: వృక్ష సంపదతో అనంత సస్యశ్యామలం అవుతుందని వీసీ ఆచార్య హెచ్.సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం విశ్వవిద్యా లయ ఆవరణలో 'కార్తీక వన సమర్థన'లో జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో మొక్కలను వీసీ, రిజిస్ట్రార్ ప్రారంభించారు. ఉపకులపతి మాట్లాడుతూ 2025 అక్టోబర్ 22 నుండి నవంబర్ 20 వరకు 'కార్తీక వన సమర్థన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. క్యాంపస్‌లో ఐదు వేర్వేరు మొక్కల జాతులకు చెందిన దాదాపు 100 మొక్కలను నాటారు. ఈ ప్రచారం 'పంచవటి' సృష్టిని చేపడుతున్నట్లు తెలిపారు. అనంతపురం నుండి స్థానిక ఎన్జీవోలు మద్దతుతో నిర్వహించిన పోటీలు, సమూహ చర్చలు, సెమినార్లు వంటి వివిధ కార్యకలాపాలను చేపడతామన్నారు. వెనుకబడిన మన అనంతపురం లాంటి ప్రాంతంలో కరువును పూర్తిగా రూపుమాపాలంటే వీలయినంత ఎక్కువ చెట్లు పెంచాలన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 18, నవంబరు 2025

శ్రీసత్యసాయి శత జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీసత్య సాయి బాబా శత జయంతి వేడుకలను కనీ వీని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ పేర్కొన్నారు. సోమవారం ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలపై ఆయన ట్రస్టు సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు . పట్టణంలో రైల్వే స్టేషన్ నుండి ప్రశాంతి నిలయం వరకు 9 కిలోమీటర్ల మేర విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశామన్నారు. ఈ ఏడాది 260 ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన ఘనత సత్యసాయి సెంట్రల్ ట్రస్టు కే దక్కుతుందన్నారు. నవంబర్ ఒకటవ తేదీ నుంచి పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి సత్యసాయి భక్తులు విచ్చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. సత్యసాయి బాబా ఆధ్యాత్మిక ప్రవచనాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింప జేయాలని ప్రతి ఒక్క భక్తుని మదిలో ఉందని,ప్రతి ఒక్క భక్తుడు,ప్రజలు ప్రశాంతి నిలయంలో గడిపేందుకే వస్తున్నారన్నారు. సత్యసాయి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్ర పండుగలుగా నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. భారీగా తరలి వస్తున్న భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు తాత్కాలిక టెంట్లను ఏర్పాటు చేశామన్నారు. 19 ప్రధాని, 22 ఉదయం రాష్ట్రపతి, సాయంత్రం ఉప రాష్ట్రపతి, 23ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి, గవర్నర్లు, కేబినెట్ మంత్రులు రానున్నట్లు తెలియజేశారు. 160 ప్రత్యేక రైలు మార్గాలను పుట్టపర్తికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. 19వ తేదీ 100 కాయిన్,4 స్టాంప్స్ ప్రధాని ఆవిష్కరిస్తారన్నారు. శతజయంతి వేడుకలకు సాయి భక్తులే ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలియజేశారు. సాయి జయంతి రోజున 100 గిర్ ఆవులను వంద మంది రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సేవా సమస్యల అధ్యక్షుడు నిమిష్ పాండే, కోటేశ్వరరావు, సుందర్ పాల్గొన్నారు.

సత్యసాయి బాబా సేవలు చిరస్మరణీయం..

ఘనంగా బాబా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా సేవలు చిరస్మరణీయమని బాబా భక్తులు కొని యాడారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలను వడియ రాజుల సంఘం అధ్యక్షులు సాయిరాం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి, చిత్రపటం ముందు కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా బాబాను స్మరిస్తూ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజా సంక్షేమ, సేవలను వివరించారు. సత్యసాయి బాబా భక్తుడు సాయిరాం ఆంజనేయులు స్థానిక పత్రికా విలేకరులకు శ్రీ సత్య సాయి బాబా చిత్రపటాన్ని బహుకరిస్తూ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పద్మనాభ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి భక్తులు, టిడిపి నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, చెన్నకేశవులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినర్

విశాలాంధ్ర-కదిరి: మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీలోనిమున్సిపల్ హైస్కూల్‌ను అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినర్ ఏపీ లాజరు తనిఖీ చేశారు. పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించడానికి కావాల్సిన ఫర్నిచర్, వసతులపై ప్రధానోపాధ్యాయురాలు శైలజను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణం మొత్తం తిరిగి సంతృప్తి వ్యక్తం చేశారు. కేజీబీవీ,మున్సిపల్ హైస్కూల్, సాధన స్కూల్,వాల్మీకి స్కూల్, బాలికల పాఠశాలను పరిశీలించారు.

బీసీ హాస్టళ్లలో ఏమి జరుగుతోంది..?

- హాస్టళ్లలో ఇంచార్జ్‌ల కోసం గందరగోళం
- మెనూ పాటించని వార్డెన్లపై నిఘా ఏదీ..
- అధికారులను ఆకట్టుకోవడంలో వారికి వారే సాటి!
- బిల్లు రావాలంటేచేతులు తడపాల్సిందే?

విశాలాంధ్ర-కదిరి: కదిరి నియోజకవర్గంలోని బీసీ సంక్షేమ హాస్టల్లో ఏం జరుగుతుందనే విషయాలపై నిఘా కొరవడింది. డివిజన్ పరిధిలోని అధికారి తీరు అయిన వారికి అరిటాకులో కానివారికి కంచంలో అన్న తీరులో వ్యవహరిస్తున్నారని ఆ శాఖలోని పలువురు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇటీవల జరిగిన కొన్ని హాస్టల్ ఇంచార్జ్ ల విషయంలో నీకు నాకు అంటూ పోటీ పడుతూ గందరగోళం సృష్టించిన సందర్భాలున్నాయి. వీటిపై ప్రతికలలో ప్రచురిస్తే విలేకరులపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చెయ్యాలంటూ ఓ అధికారి సలహా మేరకు ఫిర్యాదు చేసి ఇబ్బందులు పడినట్లు తోటి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. బాధ్యతగా పనిచెయ్యాల్సిన వారు బాధ్యతగా పని చెయ్యక పోవడంతో తనకల్లు (బాలికల)తలుపుల (బాలుర) హాస్టల్లో మూతపడ్డాయి. ప్రస్తుతం వీటిని కదిరిలో ఏర్పాటు చేసిన విద్యార్థులు లేకపోయినా వేలకు వేలు అద్దెలు చెల్లిస్తూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.మెనూ సక్రమంగా అమలు చెయ్యని విషయాన్ని 27న విశాలాంధ్ర పత్రికలో ప్రచురిస్తే టైం స్కేల్, ఔట్సోర్సింగ్ వర్కర్లకు ఒక రోజు వేతనం నిలుపుదల చేస్తూ మెమో ఇచ్చారు.... కానీ మెనూ పాటించని వార్డెన్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలకు దారి తీస్తుంది. అధికారులకు సహకరిస్తే అంతా సవ్యంగా సాగినట్టే లేదంటే వారి ఆగ్రహానికి గురి కాక తప్పదు. ఇక బిల్లులు పెట్టాలంటే చేతులు తడిపితే కానీ జరగడం లేదని సహచర ఉద్యోగులు చర్చించు కుంటున్నారు. చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కొందరు వార్డెన్లు అధికారులను ఆకట్టు కోవడంలో వారికి వారే సాటి. మెనూ సక్రమంగా అమలు చేయకుండా విద్యార్థుల కడుపులు మాడుస్తూ వాటాలు పంచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

త్వరలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని లోని కోటలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని త్వరలో ప్రతిష్టించనున్నామని బలిజ సంక్షేమ సంఘం, బలిజ మహిళా మండలి, బలిజ యూత్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం కోటలో "జయహో శ్రీకృష్ణదేవరాయ" కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం బలిజ సంగం నాయకులు తొండ మాల బాబు మాట్లాడుతూ అప్పటి శ్రీకృష్ణదేవరాయలు ధర్మవరం పట్టణంలో కోట నిర్మించారని, కాలక్రమేన ఆ వీధికి లోనికోటగా నామకరణం చేశారన్నారు. ఆ మహానుభావుని చిరకాలం గుర్తిండిపోయేలా లోని కోట వీధిలోనే వారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. జిల్లాలో గల అన్ని మండలా లలో రాయల వారు పాలించిన వాటిలో కోటలు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని పురావస్తు శాఖ అధికారులు గుర్తించి, ప్రభుత్వ అనుమతితో మరమ్మత్తులు చేయించి, పర్యాటక కేంద్రంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో బేల్దారి చేన్న రాయుడు, అల్లం మూర్తి ,తోట ప్రసాద్, పెరిమాలి రమాదేవి, ముక్తం కాశి, గోపి రాయల్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తెలిపారు. కొత్తచెరువు మార్కెట్ యార్డులో.మార్కెట్ యాడ్ చైర్మన్ పూల శివప్రసాద్, అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రైతులు ధాన్యాలు నిలువ ఉంచుకోవ దానికి ఇక్కడ ఉన్న గోదాములను వినియోగించు కోవాలన్నారు.. రైతులు ధాన్యం నిల్వ ఉంచుకోవడం ద్వారా మద్దతు ద్వారా వచ్చినప్పుడు వాటిని అమ్ముకోవచ్చు అన్నారు. ఇక్కడ ప్రతివారం గొర్రెల సంత జరుగుతున్నందున ఇక్కడ మౌలిక సదుపాయాలు కల్పించామని రైతులు ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్ర శేఖర్, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు ప్రేమనాథరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

అయ్యప్పమాలధారులకు అన్న వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేశవ నగర్‌లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 17వ తేదీ నుండి 2025 జనవరి 5వ తేదీ వరకు అన్న వితరణ కార్యక్రమాన్ని గురుస్వామి విజయ్ కుమార్, ఆలయ అధ్యక్షులు బండ్లపల్లి వెంకట జయప్రకాష్ చేతులు మీదుగా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా ఈ అన్న వితరణ కార్యక్రమాన్ని దాతలు, అయ్యప్ప స్వామి భక్తాదుల సహాయ సహకారాలతో నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. ప్రతిరోజు 450 మంది నుంచి 600 మంది వరకు అయ్యప్ప మాల ధారణ భక్తాదులు భిక్షకు వస్తున్నారన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 నుండి 2 గంటల వరకు ఉచిత అన్న వితరణ ఉంటుందని తెలిపారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను అందరికీ తెలియజేయడమే మా లక్ష్యము అని తెలిపారు. తదుపరి గురుస్వామి విజయ్ కుమార్‌తోపాటు ఆలయ అధ్యక్షులు బండ్లపల్లి వెంకట జయప్రకాష్ దాతలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గౌకనపల్లి చెరువుకు నీరందించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు గౌకనపల్లి చెరువులోకి హంద్రీనీవా నుండి నీళ్లు చేరడంతో ప్రాంత ప్రజలు హర్షాతి రేకాలు వ్యక్తం చేస్తున్నారు. గౌకనపల్లి, టీ.ఎస్.పల్లి, దిన్నెమీదపల్లి, కమ్మగుట్టపల్లి, పి.కొత్తపల్లి గ్రామాలలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కదిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమివుల్లా మాట్లాడుతూ "ఎన్నో ఏళ్లుగా ఎండిపోయిన చెరువులో ఇప్పుడు నీళ్లు చేరడం ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం చూడగానే గర్వంగా ఉంది. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల పురోగతిలో ఎన్డీయే ప్రభుత్వం ఎప్పుడూ వెనుకడుగు వేయదు. ప్రజలకు అవసరమైన ప్రతి దాన్ని సమయానికి అందించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ పనిలో సహకరించిన ఎన్డీయే నాయకులు గ్రామ పెద్దలందరికీ సమివుల్లా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జె.రామ గంగిరెడ్డి, జి.ఓబులరెడ్డి (మాజీ వివిఒ), కె.మహేశ్వర్‌రెడ్డి, ఏ.ప్రతాప్ రెడ్డి, పి.వేణుగోపాల్ రెడ్డి, ఏ.నరసింహా రెడ్డి, ఇంద్రప్రసాద్‌రెడ్డి, శ్రీరాములు రెడ్డి, డి.మహే శ్వర్ రెడ్డి, జి.మల్లారెడ్డి, టీ.బయప్ప, ఎం.షమివుల్లా, సుబ్బారెడ్డి, ఎం.రామాంజులరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వేణురెడ్డి, షబ్బీర్, సుబ్బయ్య, లోకేష్, ఖాజా హంద్రీనీవా, ఇరిగేషన్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కవి సమ్మేళనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల పౌర శాఖ ప్రధాన గ్రంథాలయంలో నాలుగవ రోజు 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. కవి ప్రఫుల్ల చంద్ర, టీటీడీ ధర్మాచార్యులు వెంకటేశులు, కాకుమాని రవీంద్ర గాయకులు నాగరాజు ముఖ్య అతిథులుగా అతిథులుగా విచ్చేసి గ్రంథాలయం గురించి ఒక పద్యాన్ని కవిత ద్వారా విద్యార్థులకు వినిపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పాటలు గేయాలు, పద్యాలు, కవితలు, విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాము, రమణా నాయక్, గంగాధర్, సరస్వతమ్మ, పాఠకులు,55 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు ఉలవల పంపిణీ

విశాలాంధ్ర-గాండ్లపెంట: మండలంలో ఎన్డీఏ ప్రభుత్వం రైతుల కోసం ఉలవ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రతి రైతు సీజన్‌లో ఉలవ విత్తనం వేస్తే మంచి దిగుబడి సాధించవచ్చని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఏడు సచివాలయాల్లో ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు సికిందర్, అగ్రికల్చర్ ఆఫీసర్ సాదిక్ భాషా పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని శ్రీ సత్యసాయి అక్షరజ్యోతి శిక్షణా కేంద్రం పులేరు రోడ్డులో సోమవారం ప్రశాంతి గ్రామ్ పుట్టపర్తికి చెందిన స్వర్గీయ శ్రావణమూర్తి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాలు,అట్టలు. పెన్నులు తదితర విద్యా సామగ్రితో పాటు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, పాకెట్ బియ్యం స్నేహితులైన దామోదర్, నరెష్, భవాణి, సాయిజ్యోతి, సాయిలీల, తదితరులు సెంటర్ నిర్వాహకులైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతైన దేవాంగం జగదీశ్వర్ ప్రధానో పాధ్యాయులు ద్వారా పంపిణీ చేశారు

సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్ర వ్యా ప్తంగా మసీదులలో పని చేసే మౌజన్, ఇమామ్‌లకు గౌరవ వేతనం విడుదల చేయడంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు ఇమామ్ మౌజాన్ అధ్యక్షులు అలీ, మబ్బాషా, మహబూబ్, జియావుల్లా తదితరులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడు కూడా ఇమాం మౌజన్ గౌరవ వేతనాలు విడుదల చేయలేదని,కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే భారత రత్నా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలలోపే బకాయి ఉన్న గౌరవవేతనాలు రూ.90 కోట్ల రూపాయలు విడుదల చేయడంపై పలువురు అభినందనలు తెలిపారు.ఈ రెడ్డిబాష మస్తాన్ వలి, నౌషాద్ మౌలానా, మస్జీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆలయంలో 15 సంవత్సరాల నుండి మాజీ ఎంఎల్ఏ అబ్దుల్ ఘని మొదటి రోజు అన్నదానం చేస్తూనే ఉన్నారని, ఈనెల 17వ తేదీ నుండి డిసెంబర్ 3 వ తేదీ వరకు ఈ అన్నదాన కార్యక్రమం జరుగునని, పట్టణంలో మాలధారణ వేసిన అయ్యప్ప స్వాములందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకావాలని తెలియజేశారు. దాతల సహకారం మరవలేనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, వైసీ చంద్రశేఖర్ ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్, గురుస్వామి రవి ఠాగూర్, సభ్యులు కొండయ్య, సంజీవ, నరసింహ, హనుమంతు, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేశు, టీడీపీ నాయకులు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పరిమళ, శ్రీదేవి, చెన్నమ్మ, లక్ష్మీదేవి, మణి పాల్గొన్నారు.

19న మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఈనెల 19వ తేదీ ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నటరాజు, తెలిపారు ఈ సమావేశం ఎంపీపీ గాయత్రి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు మండలంలోని వివిధ అభివృద్ధి పనుల పైన సమస్యల పైన చర్చించడం జరుగుతుందన్నారు

20న చింత తోపు వేలం పాట

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని చింత చెట్ల పంటకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20 వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు సర్పంచ్ కరుణాకర్ గౌడ్ డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ ల ఆధ్వర్యంలో చింత చెట్ల పంటకు సంబంధించి వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2 వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనవచ్చన్నారు.

పాముకాటుకు గురైన బీజేపీ నాయకుడికి పరామర్శ

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని మల్కాపురం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు దేవి రెడ్డి శంకర్ రెడ్డి పాముకాటుకు గురైన ఘటన పట్ల మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. బత్తలపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవి రెడ్డి శంకర్ రెడ్డిని వారు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై అక్కడి రైతులకు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం వైద్యులు అందించాలని వైద్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ తరఫున సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. బిజెపి పార్టీకు చెందిన కార్యకర్తలుకు అండగా ఎప్పుడూ ఉంటామని తెలిపారు. బిజెపి కార్యకర్త ఉత్తన్న మృతి వార్త విన్న హరీష్ బాబు వ్యక్తిగతంగా వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ధైర్యంగా ఉండాలని సూచించారు. అంత్యక్రియలకు బిజెపి నాయకులు సోమ్లా నాయక్ కూడా హాజరై కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-కదిరి టౌన్: కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు అన్ని వయసు విభాగాలలో (సీనియర్స్ అండర్ 12) క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రికెట్ కోచ్ నజీర్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కదిరి క్రెడిట్ అసోసియేషన్ సెక్రటరీ జట్టు 30 ఓవర్లలో 130 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. సాదిక్ 30 నరసింహ 25 పరుగులు చేశారు.తరుణ్, షారుఖ్, యుక్తి చెరో మూడు వికెట్లు తీశారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన కెయమ్ సిఏ ప్రెసిడెంట్ జట్టు 29 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకున్నారు. తరుణ్ 48 షాదాన్ 30 పరుగులు చేశారు.తేజేశ్వని, తాకిబ్, సంతోష్ చెరో రెండు వికెట్లు తీశారు. మధ్యాహ్నం అండర్ 12 జట్ల మధ్య పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ఆజమ్, షకీల్, సిబక్తుల్లా, గణేష్, శీనా, రవి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ప్రారంభం

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలోని తాయి గ్రాండ్‌లో గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌ను సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ రైతు లకు విరివిగా రుణాలు మంజూరు చేసి ప్రజల మన్ననలు పొందాలని బ్యాంక్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బందితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

శోభాయమానంగా రుద్రాభిషేకం..

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షి దుర్గా వీరభద్ర ఆలయంలో చివరి కార్తీక సోమవారం కావడంతో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఆధ్వర్యంలో దుర్గా వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూలతో అలంకరణతో పాటు ఏడు పడగల నాగేంద్రునికి మహా రుద్రాభిషేకం మహా మంగళారతులు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. వేద పండితులు సునీల్ శర్మ బృందం అభిషేకాలు. నాగలింగేశ్వరస్వామి వారికి లోక కళ్యాణార్థం, మహాన్యాస పారాయణం, శత రుద్ర అభిషేకం (100 రుద్ర పారాయణములు) మంగళ ద్రవ్య అభిషేకం, అన్నాభిషేకం, అలంకార సేవ వేద ఆశీర్వచనం నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారికి పసుపు కుంకుమగా చీరలు అందజేసి మొక్కులు తీసుకున్న వారి చీరలను చైర్మన్ రమా నందన్ పంపిణీ చేశారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహమూర్తి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బెవనహళ్లి ఆనంద్ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ తిరుపతి పాల్గొన్నారు..

ఎంపీడీఓకు ఘన సన్మానం

విశాలాంధ్ర - అగళి : మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజుల క్రితం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన గంగాధర్‌ను సోమవారం ఏపీఓ మంజునాథ్ ఆధ్వర్యంలో మండల ఉపాది హామీ సిబ్బంది పూలమాలలు వేసి శాలవాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకత ఉండాలని సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏవో రాజేంద్ర ప్రసాద్, ఏపీఓ మంజునాథ్, హళ్ళికెర పంచాయతీ సర్పంచ్ ముద్దరాజు,టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ కృష్ణప్ప, జెఈ ఈరప్ప, రమేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో కవి సమ్మేళనం

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక గ్రంథాలయంలో సోమవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా గురువారం ఉపాధ్యాయులు రామాంజనేయులు నన్నయ తిక్కన పోతన వాల్మీకి రచించిన భారతం రామాయణం చరిత్ర గ్రంథాలు ఏ విధంగా రచించారు. కవుల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించి తెలియజేశారు. గ్రంథాలయ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల నిరసన..

- సమస్యలు పరిష్కరించాలని విన్నపం

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని దొమ్మరొట్టి గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పార్ట్ టైమ్ ఉద్యోగులుగా పని చేస్తున్న ఉపాధ్యాయులు మూడు నెలల నుండి జీతాలు అందకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం పాఠశాల ఆవరణలో నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. గురుకుల పాఠశాలలో దాదాపు 30 మంది పార్ట్ టైం ఉపాధ్యాయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే కొన్ని నెలలు నుండి తమ సమస్యలు పరిష్కరించకపోవడంతో విధులు బహిష్కరించారు అయితే రాష్ట్రంలో ఉన్న 193 సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 1900 మంది పార్ట్ టైం ఉద్యోగస్తులుగా గత 10 నుండి 15 సంవత్సరాలుగా పాఠశాలలో తమ విధులు నిర్వహిస్తున్నామని పేరుకు మాత్రమే పార్ట్ టైం ఉద్యోగస్తులు కానీ డ్యూటీ మాత్రం ఫుల్ టైమ్ తో పాటు ఉదయం సాయంత్రం స్టడీస్,నైట్ స్టే లు,హాలిడే డ్యూటీ మరియు కేర్ టేకర్ ఇలా వివిధ రకాలుగా పనులు చేయించుకుంటున్న అధికారులు జాబ్ సెక్యూరిటీ విషయంలో ఎటువంటి న్యాయం చేయలేని ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ సెక్యూరిటీ, పార్ట్ టైమ్ నుండి కాంటాక్ట్ ఉద్యోగులుగా నియమించడం, క్రమం తప్పకుండా జీతాలు చెల్లించడంతో పాటు వేతనాలు పెంచాలని పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్పకు అందజేశారు..

రేపు ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని పుట్టపర్తి రోడ్ సాయిబాబా గుడి దగ్గర గల స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యందు ఈ నెల 19వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. గర్భం దాల్చడానికి సంవత్సర కాలంగా ప్రయత్నిస్తూ ఉండడం, అనేకసార్లు గర్భస్రావాలు కావడం, అనేక ఐయుఐ లేదా ఐవిఎఫ్ వైఫల్యాలు, రిపోర్టులు మామూలుగా ఉన్నప్పటికీ గర్భం దాల్చలేక పోవడం, వీర్యం కౌంట్ తక్కువగా ఉండడం లేదా వీర్యం కౌంట్ లేకపోవడం, పిసిఓఎస్ సమస్యలు, పాలో పియన్ ట్యూబ్ పోవడం, ఎండ్రోమెట్రియోసిస్ లేదా గర్భాశయంలో ఫైబ్రాయిడ్లు ఉండదన్న అభిప్రాయాలు వాటికి నిపుణులైన వైద్యులచే చికిత్స నిర్వహిస్తామన్నారు. సంతానము లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వివేకానంద కాలేజీలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డులో గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో వివిధ గ్రూపులలో స్పాట్ అడ్మిషన్లు కలవు అని ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, కళాశాల ఇంచార్జి రమేష్ తెలిపారు. సోమవారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ మేనేజెంట్ కోటా కింద బిసిఎ, బీబీఏ గ్రూపుల నందు 18 సీట్లు, బీకాం నందు 30 సీట్లు, బీఎస్సీ కంప్యూటర్స్‌లో 25 సీట్లు, బీఎస్సీ బాటని నందు 15 సీట్లు కలవు అని, వీటికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఫీజు రీయంబర్స్మెంట్ లేదా స్కాలర్షిప్ పథకాలు వర్తించవని తెలిపారు. సీట్లు కావలసిన వారు ఈ నెల 20వ తేదీ లోపల కళాశాలలో.. మరిన్ని వివరాలకు 9912679876 ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

ఉపాధ్యాయులకు టీచ్ టూల్ ట్రైనింగ్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న సర్వ శిక్ష అభియాన్ కార్యక్రమం కింద ఉపాధ్యాయులందరికీ టీచ్ టు ట్రైనింగ్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏపీ ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ విధంగా అయితే మన మూల్యాంకనం చేస్తామో, అదేవిధంగా టీచ్ టూల్ అనేది ఉపాధ్యాయుల బోధన విద్యార్థులకు సక్రమంగా అందుతుందా లేదా అని తెలుసుకోవడం కోసం టీచ్ టూల్ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. వీటిని ఉపాధ్యాయులు అందరూ పాఠశాల తరగతి గదిలో అమలు చేయాలన్నారు. బోధనా సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చన్నారు. కొత్తపేట మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, జీవి జడ్పీఎస్ హెచ్ఎం సుమన పాల్గొన్నారు.

ఉప్పరపల్లిలో ప్రమీల విషాద మరణంపై హరీష్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-బత్తలపల్లి: బత్తలపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామంలో బీజేపీ నాయకుడు ముత్యాలు గారి భార్య కె. ప్రమీల సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఆదివారం అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సుంకన్న, అలాగే బత్తలపల్లి ప్రాంతానికి చెందిన వసూరప్ప, ప్రమీల పై దాడి చేసినట్టు ఆరోపించారు. ఈ దాడి కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ప్రమీల ఆత్మహత్యకు పాల్పడ్డారని కుటుంబ సభ్యులు వేదన వ్యక్తం చేశారు. మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఉప్పరపల్లి గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమీల గారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీస్ అధికారులతో సమావేశమై ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. బాధ్యులకు ఎలాంటి రాజకీయ అండా, ఒత్తిడి లేకుండా ఈ కేసును ఛేదించాలన్నారు. అధికారంలో లేకపోయినా వైసీపీ గుండాల ఆగడాలు ఆగడం లేదని మండిపడ్డారు. పవర్ పోయినా పాత గూండాగిరి మాత్రం మిగిలే ఉంది. మహిళపై దాడి చేసి ప్రాణాలు తీసే పరిస్థితి వరకు నెట్టడం దారుణం. ప్రమీల మరణానికి కారణమైన బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెట్టే తీరుతామని తీవ్రంగా హెచ్చరించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 18, నవంబరు 2025

నృత్య ప్రదర్శనలో యామిని ప్రతిభ...

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సాయి నగర్లో గల సూర్య ఉన్నత పాఠశాల విద్యార్థిని టీఎం. యామిని రాకింగ్ స్టార్స్ డాన్స్ ధర్మవరం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఇంటర్నేషనల్ డ్యాన్స్ 2025 పోటీల్లో ప్రతిభ ఘనపరిచి ప్రశంసా పత్రం పొందడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, డాన్స్ మాస్టర్ లోకేష్ తెలిపారు. కర్రీస్పాండెంట్, డాన్స్ మాస్టర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు టీఎం యామినీకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

శంకరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కార్తీకమాన పూజలు

శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయం

విశాలాంధ్ర -అగళి : మండల కేంద్రంలోని చోళ రాజుల కాలం నాటి పురాతన శంకరేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరిం చుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు శివనామ స్మరణతో శంకరేశ్వరస్వామి ఆలయం మార్మోగింది. వేకువజాము నుంచే ఆలయంలో సుప్రభాత సేవాలతో ప్రారంభమైన పూజలు ఉదయం 6 గంటల నుంచే స్వామి వారికి అభిషేకాలు, రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిప్రత్యేక పూజలు సమర్పించి అర్చనలు విశేష పూజలు నిర్వహించారు.ప్రత్యేక అలంకరణలో శ్రీ జడే శంకరేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. మహిళా భక్తులు భారీగా తరలి వచ్చి మ్రొక్కులు తీర్చుకున్నారు. జై జై శంకరేశ్వర స్వామి యువ భక్త బృందం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర-శెట్టూరు : ఐదుకల్ ఉన్నత పాఠశాలలోలో విద్యార్థుల ఆధార్ అప్‌డేషన్ కోసం ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని డిప్యూటీ ఎంపీడీవో రఘురామారావు తెలిపారు. ఆధార్‌లో పేర్లు, ఫొటో, అడ్రస్ తదితరాలు తప్పుగా ఉన్న విద్యార్థులందరూ సరిచేసుకోవాలని సూచించారు.

మండలంలో వారం రోజుల పాటు ఆధార్ క్యాంపు వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ కవిత, ఉపాధ్యాయురాలు గౌరీ, సౌందర్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించాలని సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక పట్టణంలో నవంబరు 20వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఉదయం 10 గంటలకు జరుగు ధర్నా కార్యక్రమానికి సంబంధించి కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. అనంతరం సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, శ్రీనివాసులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత వైయస్సార్ ప్రభుత్వం కార్మికులకు ఉన్న సంక్షేమ వెల్ఫేర్ బోర్డును నిలుపుదల చేసి తీరని అన్యాయం చేసిందినీ అన్నారు. మేము అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరు ప్రారంభిస్తామని చెప్పి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం వారి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి ఎన్నికల్లో కార్మికుల ఓట్లు కొల్లగొట్టింది. గెలిచిన తర్వాత మాట మరిచిందని మండిపడ్డారు. అధికారంలోకొచ్చి సంవత్సరంన్నరమైనా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియుగా అనేక దఫాలుగా పోరాటాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం కార్మికుల గురించి పట్టించు కోకుండా దున్నపోతు మీద వానపడిన చందంగా వ్యవహరిస్తునీఅన్నారు .కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేసిన ఒక శాతం సెస్సు 3294 కోట్ల రూపాయలు సంక్షేమ వెల్ఫేర్ బోర్డులో ఉన్నాయని అసెంబ్లీలో, శాసనమండలిలో కార్మికశాఖ మంత్రి అధికా రికంగా ప్రకటించారునీ అన్నారు. వైసీపీ, తెలుగుదేశం ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ నిధి నుండి ప్రభుత్వ పథకాలకు దారి మళ్లించి గతంలో 1800 కోట్లరూపాయలు వాడుకున్నారనీ అన్నారు. ప్రస్తుతం కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న 3294 కోట్ల రూపాయలను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టకుండా కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలకు దారి మళ్లించడం దుర్మార్గం అన్నారు.

టిడిపి కార్యకర్త గంగన్నకు నివాళులు

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని పెద్ద జలాలపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గంగన్న ప్రమాదవశాత్తు సోమవారం మరణించారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలోఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తగంగన్న మృతదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, అనిల్ కుమార్ యాదవ్, చలమయ్య యాదవ్, కృష్ణ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా నిలుద్దామని పివికెకె డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. బి.రాఘవేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. వివిధ ప్రమాదాల బారినపడి.. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం.. మరొకరి ప్రాణం కాపాడ్డానికి తోడ్పాటును అందిస్తుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి విద్యార్థి ముందుండి సమాజాభిన్నతకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి వాలంటీర్ బ్లడ్ సెంటర్ రక్తదానాన్ని సేకరించారు. డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, బోధ నేతర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వీటిని విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని స్థానిక సెంట్రల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గ్రూప్ 2 ఐఏఎస్, ఐపీఎస్ మొదలగు కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు హాజరవుటకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన దిన పత్రికలు కాంపిటీషన్ మేగజైన్సు పక్ష పత్రికలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని ఉంటాయని విద్యార్థులు వినియోగించుకొని అభివృద్ధి పథంలో నడవాలన్నారు. ఉపాధ్యాయులు విజయభాస్కర్, సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల చెంతకే ఆధార్ సేవలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి విద్యార్థులకు చేరవేసేం దుకు, ఉన్నత విద్య అభ్యసించడంలో ఆటంకాలు ఎదురవ కుండా విద్యార్థుల ఆధార్ వివరాలు అప్డేట్ చేస్తున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ-2 మల్లికార్జున తెలిపారు. సోమవారం బొమ్మన హల్ కస్తూరిబా బాలికల పాఠశాల, ఉం తకల్లు, బొమ్మనహల్ , గోవిందవాడ,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కేంద్రం ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులకు సేవలు అందించారు. అందరూ వినియోగించుకోవాలని సూచించారు.

కుష్టు వ్యాధి సర్వేపై శిక్షణ..

విశాలాంధ్ర-ఉరవకొండ : రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కుష్టు వ్యాధి సర్వేపై ఆశా కార్యకర్తలకు వైద్యాధికారి వెంకటేష్ నాయక్ ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ఇంటింటా నిర్వహించనున్న కుష్టు వ్యాధి సర్వే(ఎల్సీడీసీ)నిర్వహణపై ఆషా కార్యకర్తలు, వలంటీర్ ప్రతిరోజూ గృహ సందర్శన చేసి కుష్టు లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వైద్యులకు రెఫర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదును సరిచూసుకోండి

విశాలాంధ్ర-ఎల్లనూరు : మండల వ్యాప్తంగా 2025 ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి పంట నమోదు జాబితా సిద్ధమైనట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు తమ పంట నమోదును అధికారులు గుర్తించిన జాబితాలో ఉన్నదో లేదో ఆయా రైతు భరోసా కేంద్రాలలో పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు ఉన్నచో సరిచేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

కిటకిటలాడిన శైవ క్షేత్రాలు..



విశాలాంధ్ర-చిలమత్తూరు: కార్తీక మాసాన్ని పురస్కరించు కొని చివరి సోమవారం కావడంతో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయి, చిలమత్తూరు, కొడి కొండ, కోడూరు, టేకులోడు, బ్రహ్మేశ్వరం పల్లి, సోమగట్ట గ్రామాలలోని శైవ విష్ణు ఆలయాలలో స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఎందరో కృషి ఫలితంగా గ్రంథాలయ స్థాపన

బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బి.జ్యోతి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఎందరో కృషి ఫలితంగా గ్రంథాలయం స్థాపించబడిందని బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బి జ్యోతి అన్నారు. 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా నాలుగవ రోజున గ్రంథాలయం కవి సమ్మేళనం, సెమినార్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సరోజినీ నాయుడు బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బి.జ్యోతి హాజరైనారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా సుజాత వ్యవహరిస్తూ గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ విద్యార్థులుచే చెప్పడం జరిగింది. అనంతరం బి జ్యోతి మాట్లాడుతూ గ్రంథాలయ ప్రాముఖ్యత తెలియజేస్తూ అయ్యంకి వెంకటరమణయ్య ,గాడిచర్ల హరిసర్వోత్తమ రావు ఎందరో కృషి ఫలితంగా గ్రంథాలయం స్థాపించబడింది నీ అన్నారు.పుస్తకం తల్లివలె లాలిస్తాయి, మిత్రుని వలె ఆదు కుంటాయి, గురు వలె బోధిస్తాయి అని తెలుపుతూ, కవిత ద్వారా నీతి పద్యాలు భావాలు తెలిపారు. పుస్తకం విద్యార్థులకు భూషణం లాంటిది చదవడం వలన వారి జీవన విధానం అభివృద్ధి చెందును పుస్తకాలు లేని గది ఎప్పుడు కిటికీలు లేని గుడిసెలు అని చెప్పారు, దేహానికి రిటైర్మెంట్ ఉంది కానీ దేశభక్తికి రిక్రూట్మెంట్ లేదని తెలిపారు, కవితలు ద్వారా చక్కటి భావాలు తెలియజేసి స్ఫూర్తిని కలిగించారు. కత్తి కన్నా కలం గొప్పది కులము కన్నా గుణం గొప్పదని తెలుపుతూ నిరంతరం పుస్తక పఠనం నింపును నీలో దివ్య మాన సహనం, జ్ఞానం తరిగనిది, కరగనిది సాహితీ సంపద నిధి. గ్రంథాలయం వచ్చిపోయే పాఠకులతో నిత్య కళ్యాణం ,పచ్చ తోరణంగా వెలిగిపోవాలని కవితలు ద్వారా భావాలు తెలియజేస్తూ స్ఫూర్తి కలిగించారునీ అన్నారు . గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ ఆదిలక్ష్మి, లైబ్రేరియన్ ఔట్సోర్సింగ్ హేమలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మారుతి ప్రసాద్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్.. మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మిని స్ట్రేషన్) కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న వి.మారుతి ప్రసాద్‌కు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో సత్యభామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. ప్రొఫెసర్ బి.భారతి పర్యవేక్షణలో యాన్ ఇంటలిజెంట్ మల్టీ మోడల్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఎమర్జింగ్ అప్లికేషన్ యూజింగ్ ఐఓటి అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ అందజేశారు. మారుతి ప్రసాద్‌ను యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్సలర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ప్రోఛాన్సలర్ ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపక బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఎన్ఎంఎస్ఎస్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం : మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు సహకారంతో, జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్ ప్రచురించిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉపయోగపడే మెంటల్ ఎబిలిటీ మెటీరియల్ పుస్తకాలను ధర్మవరం పట్టణంలోని మున్సిపాలిటీ ఉన్నత పాఠశాల శాంతినగర్ 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ నాయక్, ప్రధానోపాధ్యాయులు ఉమాపతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ పరీక్షల్లో విజయం సాధిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరానికి 12,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఉపకార వేతనం ఇస్తుందన్నారు. యూటీఎఫ్ పట్టణ శాఖ నాయకులు నాగిరెడ్డి, ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

అఖిల భారత సహకార పతాక ఆవిష్కరణ ..

విశాలాంధ్ర-గోరంట్ల : మండలంలోని గౌనివారిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 72వ అఖిలభారత సహకార పతాక ఆవిష్కరణ కార్యక్రమం సహకార సంఘం చైర్మన్ రవిమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు, మల సముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ-అశ్వర్థరెడ్డి, కోరేవాండ్లపల్లి బాబురెడ్డి, రంగప్ప, కె.రామచంద్రప్ప, సొసైటీ స్థల దాత మోహనరెడ్డి, ఎస్‌డిఎల్‌సిఓ నారాయణమూర్తి, సూపర్‌వైజర్ యశోదమ్మ, గోవిందరెడ్డి, గౌనివారి పల్లి సిఈఓ సాయిరాం, సోమఘట్ట సిఈఓ శంకర్, సొసైటీ సిబ్బంది నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రొద్దకాంబ దేవి గర్భగుడి ముఖ ద్వార బంధాల ప్రతిష్టాపన

విశాలాంధ్ర-రొద్దం: మండల కేంద్రంలో రొద్దంలో అతి పురాతన రొద్దకాంబ దేవి దేవాలయం పునర్ నిర్మాణంలో భాగంగా కార్తీక చివరి సోమవారం పురస్కరించుకుని దేవతకు వేకువ జాము నుండి ప్రత్యేక పూజలు అలంకరణలు వేద పండితుల ప్రవచనములతో ముఖ ద్వార బంధాలను ఘనంగా ప్రతిష్టించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులుపెద్ద ఎత్తున గురికాపులు ఆలయ కమిటీ సభ్యులు రొద్దగార వక్కలి గల కుటుంబ సభ్యులు భక్తాదులు రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-సత్యసాయిబ్యూరో : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నంబులపూలకుంట శాఖా గ్రంథాలయంలో, లైబ్రేరియన్ ఎస్. ఫరియా భాను ఆధ్వర్యంలో జెడ్‌పి హెచ్ స్కూల్ విద్యార్థినీ-విద్యార్థులకు "పుస్తక విలువ - గ్రంథాలయాల ప్రాముఖ్యత"పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్ పి హెచ్ స్కూల్ హెచ్ఎం శ్రీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "చినిగిన చొక్కా అయినా తోడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో" అనే సూక్తిని ప్రస్తావించి విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాధాన్యతను వివరించారు. చిన్నప్పటి నుంచే చదువు అలవాటు పెంపొందించుకోవాలని, నేటి చరిత్రను భావితరాలకు చేరవేయగల అద్భుత సాధనం పుస్తకమని పేర్కొన్నారు.

శివాలయంలో భక్తుల సందడి

విశాలాంధ్ర-గుంతకల్లు : కార్తిక సోమవారం సందర్భంగా భీమిరెడ్డి కాలనీలో సావిత్రమ్మ బాయ్ దగ్గర శివుని గుడి కార్తిక మాసంలో భక్తులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుడి కార్యదర్శి రాముడు మాట్లాడుతూ కార్తిక మాసంలో ప్రతి సంవత్సరం ఇక్కడ భోజనాలు ఏర్పాటు చేస్తామని భక్తులు విరివిగా వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొంటారని అందులో భాగంగా ఈరోజు కూడా భోజన కార్యక్రమంలో భక్తులు వచ్చి తీర్థ ప్రసాదాలు భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, కుమార్, రాము, భాస్కర్, ఆనంద్, గుర్రాజు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ ఓ.ఆనంద్ 395 అర్జీలను స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున రెడ్డి, ఆనంద్, రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హౌసింగ్ పిడి శైలజ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పాల్గొన్నారు.

సమస్యలపై వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-గుత్తి: పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుత్తి మున్సిపల్ కమిషనర్ ను కలిసి పట్టణంలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు . సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప అధ్యక్షతన మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు టీ తిమ్మారెడ్డి మహిళా నాయకురాలు హేమలత మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్ నారాయణ సీనియర్ నాయకుడు సంజీవ్ పట్టణ ప్రధాన కార్యదర్శులు నూర్ హసన్, ప్రేమ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణం- పచ్చదనంపై శిక్షణ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులకు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రీన్ అంబాసిడర్ లకు, డ్వాక్రా సంఘాల సభ్యులకు, బొమ్మనహల్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 18, 19, 21 తేదీలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సోమవారం ఎంపీడీవో విజయభాస్కర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 18న సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్ లకు, 19న దీన్ అంబాసిడర్లకు, స్వయం సహాయక సంఘాలకు, మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. 21న శ్రీధర్ఘట్ట సచివాలయం వద్ద పారిశుధ్య కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు అందరూ హాజరు అవ్వాలన్నారు. శిక్షణకు హాజరు అయ్యేప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానం అయిన ఫోన్ నెంబర్ తప్పకుండా తీసుకొని రావాలన్నారు. మూడు రోజుల శిక్షణ తరగతులను డిజిటల్ అసిస్టెంట్లు శివ, రంగా, ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరుగుతాయి అన్నారు.

గ్రంథాలయాలపై అవగాహన ..

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని జూనియర్ కళాశాల వద్ద ఉన్న గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ అధికారి బి. రవి కుమార్ నాయుడు ఆధ్వర్యంలో గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ శివశంకర్, రవిశంకర్ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపేసాధనమే పుస్తకమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 మంగాపురం నందు 7 రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరం ముగిసింది. సోమవారం ప్రోగ్రాం అధికారి డా. జయప్ప ఆధ్వర్యంలో గ్రామం లోని డ్వాక్రా భవన్ చుట్టూ క్లీన్ డ్రైవ్ చేపట్టారు. అనంతరం ప్రోగ్రాం అధికారి డా. జయప్ప ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో వికసిత్ భారత్ 2047 లో యువత పాత్ర అను అంశంపై అవగాహన సమావేశం ఏర్పాటు చేసి యువత స్వదేశీ వస్తువులను ఉపయోగించి, ఆత్మనిర్భర భారత్ వైపు పయనిస్తేనే వికసిత్ భారత్ సాధ్యమని తెలిపారు. తదుపరి ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంకు గ్రామ మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ మరియు గ్రామ పెద్దలు అంజే నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం మా గ్రామంలో నిర్వహించడం చాలా సంతోషకరమని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను, ప్రోగ్రాం అధికారిని అభినందించారు. ప్రోగ్రామ్ అధికారి డా. జయప్ప ప్రసంగిస్తూ 7రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రోగ్రాంకు సహకరించినందుకు ప్రతివిద్యార్థికి, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ, నారాయణ నాయక్ దంపతులను సన్మానించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయప్పను గ్రామస్తులు సన్మానించారు,ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రతాప్,రామన్న, నగేష్ గౌడ్, చంద్ర మోహన్ మారుతి పాల్గొన్నారు.

బ్లూ మూన్ డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర-కదిరి టౌన్: రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు కదిరి మున్సిపాలిటీ పరిధిలోని బ్లూ మూల్ డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత శివశంకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈమేరకు సోమవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. సోమవారం నుంచి కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్ 50 సీట్లు, బిఎస్సి కంప్యూటర్ సైన్స్ మేనేజ్మెంట్ సీట్లు 12, బిఎస్సి బాటని స్పాట్ అండ్ మేనేజ్మెంట్ సీట్లు 13,బిఎస్సి మ్యాథమెటిక్స్ 25 సీట్లు,బిఎస్సి జువాలజీ 25 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. తమ కళాశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ప్రతి ఇంటి నుంచి ఒకరు ప్రభుత్వ పథకాల ప్రచారకర్త కావాలి

విశాలాంధ్ర- గుమ్మగట్ట: రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరేలా చెయ్యడానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం వెనకబడి పోయిందని పేర్కొన్న కాలవ, ఎన్.చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాదిన్నరలోనే అమలు చేశామని తెలిపారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రప్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబుల పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. జగన్ అండ్ కో కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించిన ఆయన, వాటిని తిప్పికొట్టడం ప్రతి టిడిపి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. ఇందుకోసం ప్రతి కుటుంబం నుంచి ఒకరు ప్రభుత్వ పథకాల ప్రచారకర్తగా పని చేయాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత కింద ఈ నెల 19న ఆర్థిక సాయం పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. కనేకల్లు కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగి, రాయదుర్గం నియోజకవర్గంలోని 38,508 మంది రైతులకు రూ.26.95 కోట్లు ఖాతాల్లో జమచేయనున్నామని వెల్లడించారు. విత్తనం నుంచి పంట అమ్మకం దాకా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటోందని తెలిపారు.

గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం తెలిపారు. సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ బోజ్జి రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎస్టి కమిషన్ సభ్యులుగా వెంకటప్ప ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బో జ్జిరెడ్డిని కలిసి ఎస్టి గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలని గిరిజనులకు రావలసిన వ్యక్తిగత రుణాలు మంజూరు అయ్యేవిధంగా కృషి చేయాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ కు విజ్ఞప్తి చేసినట్లు పురుషోత్తం తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని సంత మార్కెట్ వెళ్లే దారి చర్చి ఎదురుగా శ్రీ బాలాజీ క్లినిక్, దేవి మెడికల్ స్టోర్ ఆధ్వర్యం లో సోమవారం బ్లడ్ షుగర్, హిమోగ్లోబిన్, బ్లడ్ గ్రూప్ బరువు పల్స్ పరీక్షలు నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వచ్చిన వివిధ జబ్బులు ఉన్న 185 మందికి వైద్యులు హరిబాబు నాయక్, తరుణ్ నాయక్, ప్రసన్న కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి దేవి మెడికల్ స్టోర్ యజమాని రమేష్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి రక్త పరీక్షలు ఉచిత మందుల పంపిణీకి దాదాపు 70 వేల రూపాయలు శ్రీ బాలాజీ క్లినిక్ దేవి మెడికల్ స్టోర్ యజమాని రమేష్ తన సొంత ఖర్చులతో ప్రజలకు సేవలందించారు.